


భద్రాచలం దగ్గరున్న అడవిప్రాంతం.

జంతువులన్నీ పెద్ద మఱ్ఱిమాను కింద సమావేశమయ్యాయి.

తామన్నింటిని కోతి అక్కడికి ఎందుకు రమ్మందో వాటికి అర్థంకాలేదు.

కోతి రానే వచ్చింది. అన్నింటిని ఒకసారి చూసి "నేనిప్పుడు చెప్పబోయేది జాగ్రత్తగా వినండి. ఆటవిక దశలో వున్న మనిషి విజ్ఞానవంతుడయి వస్తుమార్పిడి విధానంతో మొదలెట్టి డబ్బుతో అవసరాలు తీర్చుకునే స్థాయికి ఎదిగాడు. డబ్బు..డబ్బు..మనిషికి ఏది కావలసి వచ్చినా పాదాక్రాంతం చేస్తుంది. ఇహ మనం ఇదే అడవిలో పుడతాం..గిడతాం. ఓ అచ్చటా లేదు ముచ్చటా లేదు. ఎందుకీ జన్మ?" అని ఊపిరితీసుకోవడానికి ఆగింది.

"అయితే మనమిప్పుడేం చెయ్యాలి?"అంది కుందేలు.

"వస్తున్నా..అక్కడికే వస్తున్నా..మనలో కొన్ని ఎగరగలిగిన ప్రాణులున్నాయి. అవి ఎంచక్కా ఎక్కడికన్నా వెళ్ళి వింతలూ విడ్డూరాలు చూసొస్తాయి. మరి ఎగరలేని వాటి పరిస్థితేంటి? అలాగే కొన్ని వేగంగా పరిగెట్టేవి. అవి కూడా దూర ప్రాంతాల వరకూ వెళ్ళి వాటికి కావలసినవి తెచ్చుకుంటాయి. మరి తాబేలు లాంటి చిన్నగా నడిచేవాటి సంగతేంటి? అవి ఏ సుఖాలూ నోచుకోకుండా బ్రతకవలసిందేనా? ఆలోచించండి" అంది.

అన్నీ ఆలోచనలో పడ్డాయి 'నిజమే కదా తమలో కొన్నిటికి ప్రాకృతికంగా లభించిన శక్తులవల్ల హాయిగా వుంటున్నాయి. కొన్ని తమ అశక్తతకి బాధపడుతూ బ్రతుకు వెళ్ళదీస్తున్నాయి.'

"అయితే మనమేం చేయాలి?"ముక్తకంఠంతో అడిగాయి.

కోతి వాటివంక గర్వంగా ఓమారు చూసి. మనం కూడా డబ్బుని మారకానికి ఏర్పాటుచేసుకోవాలి. ఎంత డబ్బు సంపాదిస్తే అన్ని సుఖాలు. గాలిలో ఎగరలేనివి ఎగరవచ్చు. నీటిలో ఈదలేనివి నీటిపై ప్రయాణించొచ్చు. కావలసిన పదార్థాలు కొనుక్కుని తినవచ్చు. ఏమంటారు? ఆలోచించుకోండి" అంది.

అన్నీ కోతితో ఏకీభవించాయి.

మరుసటిరోజునుండి డబ్బునేర్పాటు చేసుకుని కష్టపడి సంపాదించడం మొదలెట్టాయి.

కొంతకాలంగడిచింది.

వాటిలో బలమైనవి బాగా డబ్బు గడించి సుఖపడుతున్నాయి. పాపం బలహీనమైనవి మనలేకపోతున్నాయి.


ఇంతకుముందులా ఏవిపడితే అవి తినడంకుదరడంలేదు. కొన్ని జంతువులు చెట్లని వేలంపాటలో

దక్కించుకున్నాయి..మరికొన్ని నీటి చెఱువులని. అన్నీ డబ్బు రంధిలో పడి కొట్టుమిట్టాడుతున్నాయి. జంతువులుగా ఇంతకుముందు వున్న బలహీనతలతోపాటు ఇప్పుడు కొత్తగా వచ్చిన ఆర్థిక అసమానతలతో  అతలాకుతలమవుతున్నాయి. అన్నీ మళ్ళీ కోతివద్దకెళ్ళి మొరపెట్టుకున్నాయి.

"ఇంతకుముందు మేమంతా హాయిగా శాంతిగా మాకు కావలసింది తిని తాగి ఈ అడవిలో ఎంతో ఆనందంగా వుండేవాళ్ళం. రేపన్నరోజుకి దాచుకోవాలన్న ఆలోచనవుండేది కాదు. ఇప్పుడు అంతా మారిపోయింది. ఒకటంటే మరొకదానికి పడకపోవడం..అకారణ ద్వేషాలు అసూయలు. అడవంతా 'నాది..నీది" అని విభజించబడింది. అందుకే మేము ఈ పద్ధతికి స్వస్తిపలికి మునుపటిలాగా సంతోషంగా వుండదలదాము."అనిచెప్పి స్థిర నిశ్చయంతో ముందుకు కదిలాయి.

కోతి కూడా పశ్చాత్తాపంతో వాటితో కలిసి కదిలింది.

***


Add a comment...
Also post on Facebook
Posting as Sai Somayajulu (Change) Comment


Sn Chennuri · Top Commenter · Bangalore, India
very good story - Chennuri Sudarshan
Reply · Like · Follow Post · 3 hours ago

Facebook social plugin

## మరిన్ని కథలు

- అసతోమా సద్గమయ - బి.వి.రమణరావు
- పాపం జోగినాథం - కె.కె.భాగ్యశ్రీ
- యజ్ఞోపవీతం పరమం పవిత్రం - ఆదూరి హైమావతి

Serials
Stories
Columns
Cinema
Cartoons
Submit Article
Contact
Advertise
Old Issues

©All rights reserved to gotelugu